Singers: P Suseela, V Ramakrishna Music Director: KV. Mahadevan

ఈ నదిలా నా హృదయం పరుగులు తీస్తుంది ఏ ప్రేమ కడలినో ఏ వెచ్చని ఒడినో వెతుకుతు వెళ్తోంది ॥2॥

వలపు వాన చల్లదనం తెలియనిది వయసు వరద పొంగు సంగతే యరగనిది ॥2॥

కలల కెరటాల గలగలలు ఊరేగనిది ॥2॥ గట్టు సరిహద్దు కలపబడి డాటనివి

ఏ మబ్బు విరిసినదో ఏ జల్లు కురిసినదో ఎంతగా మారినది ఎందుకో ఉరికినది

ఈ నదిలా నా హృదయం పరుగులు తీస్తోంది ఏ ప్రేమ కడలినో ఏ వెచ్చని ఒడినో వెతుకుతు వెళ్తోంది

అడవి పిల్లల్లే ఎక్కడో పుట్టినది అడుగడుగునా సొగసు పోగు చేసుకున్నది

మలుపు మలుపులో ఒక ఒంపు తిరిగినది వలపు మలుపులో ఒక ఒంపు తిరిగినది

ఏ మనిషికీ మచ్చికకూ రానన్నది ఏ తోడు కలిసినదో ఏ లోతు తెలిసినదో

వింతగా మారినది వెల్లువై ఉరికినది ॥2॥

ఈ నదిలా నా హృదయం పరుగులు తీస్తుంది ఏ ప్రేమ కడలినో ఏ వెచ్చని ఒడినో వెతుకుతు వెళ్తోంది



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org